సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 22 జనవరి 2024 : పేజీలు 8

## నీతి నిజాయితీ లేని రాజకీయ ప్రత్యర్థులు ఉండటం దౌర్భాగ్యం

### - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తనకు అసమర్థత, నిజాయితీ లేని రాజకీయ ప్రత్యర్థులు వుండటం దౌర్భాగ్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక రెడ్డి కళ్యాణ మండపం వద్ద ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే టికెట్ కోసం, చంద్ర బాబు మెప్పుకోసం, వారిఉనికి కాపాడుకు నేందుకు స్థానిక టిడిపి నాయకులు తనపై అసత్యాలు మాట్లాడటం బాధాకరమని అన్నారు. ఇరువురు వ్యక్తులు ఈరకంగా దుష్ప్రచారం చేస్తున్నారని, అనుభవజ్ఞుడు, యువకుడు ఒకరినొకరు మించి పోయారని విమర్శించారు. వీరు ఏరోజు ప్రజా సమస్యల పరిష్కారానికి గాని, అభివృద్ధి కోసం గాని పోరాటాలు చేయడం కానీ, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నాలు చేసిన దాఖలాలు లేదన్నారు. కేవలం అబద్దాలు, తనపై అసత్యాలు మాట్లాడటం, తాను అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని చెప్పడం, ప్రొద్దుటూరు లో ఏది జరిగినా తానే చేసినట్లు ప్రజలను నమ్మించే మిగతా 2లో

## అసౌకర్యానికి నిలయం చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



3లో

## ప్రజా ఉద్యమాలను అడ్డుకోవడం తగదు



2లో

## నగర కులస్తులంతా ఏకతాటిపైకి రావాలి



3లో





## పరికరాలు ఫుల్ ఎస్‌డబ్ల్యూపిసిల పనితీరు నిల్

# పంపిణీ ఎప్పుడో...!

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలోని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రా లను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబం నుంచి తడి చెత్తను పొడి చెత్తను సేకరించి ఏరువుగా మార్చి దానిని ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ ఆలోచన ఉన్నప్పటికీ మండలంలో ఇందుకు పూర్తి విరుద్ధంగా కనబడుతుంది. కారణం ప్రభుత్వము నుంచి నిధులు లేకపోవడం లేక అధికారుల అలసత్వము తెలియదు కానీ మొత్తం మీద మండలంలో ఎక్కడ కూడా ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలు పనిచేయలేదు. అయినప్పటికీ ప్రభుత్వము నుండిభారీ స్థాయిలో తడిచెత్తను పొడిచెత్తను స్వీకరించ డా నికి చెత్త బుట్టలు ఎంపీడీవో ఆఫీసుకి రావడం జరిగింది .వచ్చిన ఆ పరికరాలు సంబంధిత పంచాయతీలకు సప్లైచేశారోలేదో తెలియదు వాటిని వినియోగంలోనికి తీసుకు రావాల్సిన బాధ్యత ఖచ్చితంగా అధికారుల పైన ఉంది. మండలంలో మరో విచిత్రమైన సమస్య ఏమిటంటే ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలు అసలే పని చేయలేదు పరికరాలు సప్లై చేయడంవల్ల కలిగే లాభమేంటి అని ప్రజలు చర్చించుకుంటు న్నారు ప్రభుత్వం చెత్తను సేకరించడానికి బ్రాండ్ అంబాసిడర్ కూడా నియమించుకోవడం జరిగింది అలాగే చెత్తను ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలు తీసుకువెళ్ల డానికి వాహనాలు కూడా సమకూర్చడం జరిగింది. ఇన్ని పరికరాలు అందుబాటులో ఉన్నప్పుడు ఎక్కడలోపం తెలియదు చిట్వేలి మండలంలో మాత్రం ఒక్క ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రం కూడా పనిచేయక పోవడంపైన తీవ్రస్థాయిలో ప్రజలనుంచి విమర్శలు వస్తున్నాయి. మండల అధికారులు పనితీరు కూడా ప్రజలకు ప్రభుత్వానికి మంచి చేయాలని ఉద్దేశం కూడా లేనట్లు ఉందని పరిశుభ్రత పైన పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నా రని సాక్షాత్తు మండల మెజిస్ట్రేట్ కార్యాలయ పరిసరాలు కూడా అపరిశుభ్రతకు నిలయం గా ఉన్న పట్టించుకునే నాధుడే లేడు. అనేక పంచాయతీలలో వీధిలైట్లు పగల పూట వెలుగుతూ ఉన్నా కూడా వాటిని వెలగకుం డా చేసే బాధ్యత ఎవరిపైన ఉంది పంచాయ తీల పైన కచ్చితంగా ఉంది అనేది నగ్నస త్యం. ఎవరికి వారే యమునా తీరే అనే లెవెల్ లో ఉండడం వల్ల ప్రభుత్వానికి భారీ స్థాయిలో నష్టం జరుగు తుంది అన్నది వాస్తవం. చిట్వేలి మండలం లో సాక్షాత్తు మండల అధికార కార్యాల యాల సముదాయం ముందు భాగాల ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతలు కూడా అపరిశుభ్రతలతో ఉండడంతో మండల అధికారుల తీరు ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చుఅని ప్రజలు చర్చించుకుం టున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం నుండి వచ్చిన చెత్తసేకరణ బుట్టలను పంపిణీచేసి మరియు మిగతా 2లో

## కోడిగుడ్ల కాంట్రాక్టర్‌తో కుమ్మకైన ఐసిడిఎస్ అధికారులు!

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని జమ్మలమడుగు మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో అంగన్వాడి సెంటర్లో విద్యార్థులకు చెడిపోయిన కోడిగుడ్లు పంపిణీ చేసి చిన్నపిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఐసిడిఎస్ అధికారులపై చర్యలు చేపట్టాలని ఏఐటీయూసీ జమ్మలమడుగు నిర్మాణ బాధ్యులు ప్రసాద్ ఆరోపించారు ఆదివారం ఐసిడిఎస్ ప్రాంగణం నందు వారు విలేకరులతో మాట్లాడుతూ మండలం పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో అంగన్వాడి కేంద్రం నందు సచివాలయం ఉద్యోగులు పంపిణీచేసిన చెడిపోయినగుడ్లను పంపిణీచేసి చిన్న పిల్లల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారని ఇందులో పర్యవేక్షించాల్సిన ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఉన్నతాధికారులు కాంట్రాక్టుతో మిగతా 2లో



## భూ రక్షణ చట్టం అమలులోకి వస్తే మీ భూములు గోవిందా గోవిందా

### -దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా మారిన జగన్ టీం

### -టిడిపి నాయకుడు రమేష్ కుమార్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** భూ రక్షణ చట్టం అమలులోకి వస్తే మీ భూములు గోవిందా గోవిందా అని రాజకీయాలు నీతి నిజాయితీతో చేయాలని దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా జగన్ టీం పనిచేస్తుందని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆ రమేష్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి పై మండిపడ్డారు ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అజ్ఞానంతో తీసుకొచ్చిన భూ రక్షణ చట్టం అనేది చాలా ఆందోళన కలిగించే విధంగా ఉందని ఎవరికి ఎవరి భూములకు ఎవరు రక్షణ కల్పిస్తు న్నారో ప్రజలను అయోమయంలో పడేసిందని మిగతా 2లో



# అసౌకర్యానికి నిలయం చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంటశాల



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 1400 మంది విద్యార్థులు అక్కడ విద్యను అభ్యసిస్తూ ఉన్నారు. ఉపాధ్యాయులు కూడా పిల్లలకు మంచి విద్యను అందిస్తున్నారు అనడంలో సందేహమే లేదు కానీ దురదృష్టం ఏంటంటే చిట్వేలి లో ఉన్న పాఠశాలకు జిల్లా స్థాయిలోనే మంచి గుర్తింపు ఉంది రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించిన ఘనత కూడా చిట్వేలు పాఠశాలకే ఉంది ఇలా ఎన్నో విషయాలకు విశిష్టతలకు నిలయమైన చిట్వేలు పాఠశాల మధ్యాహ్న భోజన పథకం కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంటశాల పరిస్థితి మనం గమనించినట్లయితే అసౌకర్యాలకు అడ్డాగా ఉంది అని పాఠశాలల్లోని పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశా.రు వర్షాకాలంలో అక్కడ పనిచేసే వంట సిబ్బంది చాలా ఇబ్బంది పడుతున్నారని పైన నుంచి వర్షం పడుతూ ఉంటేనే అక్కడే వంట చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయని వంటశాల పరిస్థితి మారే అవకాశం లేదా మారాలి అంటే ప్రభుత్వం మారాల సందేనా అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలకు ప్రజా సమస్యలకు పరిష్కారం మార్గాలు చూపే చిట్వేలి ప్రముఖులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న వంటశాల పరిస్థితిని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న మరుగుదొడ్ల సమస్యలు తీర్చాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల సమస్య కూడా వేధిస్తుందని విద్యార్థులు ఆరుబయటే మలవిసర్జన చేయడం తీవ్ర ఆవేదన కలిగిస్తుందని పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు సంబంధిత అధికారిని వివరణ అడగగా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్ళు ఉన్నామని ఖచ్చితంగా సమస్య తొందరలోనే పరిష్కారం అవుతుందని తెలియజేయడం కొసమెరుపు

# విశ్వబ్రాహ్మణులకు రెండు ఎమ్మెల్యే సీట్లతో పాటు ఒక ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

## -సానుకూలంగా స్పందించిన నారా లోకేష్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ లో విశ్వబ్రాహ్మణులకు రెండు అసెంబ్లీ సీట్లతో పాటు ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ని కోరారు (రాయచోటి వాసి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణులు సంఘం ప్రధాన కార్యదర్శి,పొలిటికల్ సమన్వయ కమిటీ సభ్యులు దువ్వూరు నరసింహాచారి. విజయవాడ కరకట్టలోని నారా లోకేష్ నివాసంలో ఎపి విశ్వబ్రాహ్మణులు సంఘం నాయకుల తో పాటు ఎపి వడ్డెర సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఇడగొట్టు నాగేశ్వర రావు తో కలిసి దువ్వూరు నరసింహ చారి గౌరవప్రదంగా కలవడం జరిగింది.వారికి శాలువాలతో సన్మానించి పుల బుక్కే ను అందజేశారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులకు అన్ని రంగాలలో రాణించేందుకు ప్రోత్సహించాలన్నారు.సామాజిక న్యాయం కులాల ప్రాతిపదికన సీట్లుకేటాయించి నప్పుడే అదిసాధ్యపడుతుంద న్నారు.ఎంతో మంది రాజకీయా రంగంలో రాణించి ప్రజలకు సేవలు చేసేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారాన్నారు. అటువంటి వారిని ప్రోత్సహించడంవల్ల పార్టీకి రాష్ట్రప్రజలకు మేలు జరుగు తుందనే అభిప్రాయాలను దువ్వూరు నరసింహచారి వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంతృప్తి కరంగా అసెంబ్లీ స్థానాలను



కేటాయించడం జరుగుతుందన్నారు.మీరు కోరినట్లు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ స్థానాన్ని కచ్చితంగా ఇవ్వనున్నట్లు వారు స్పష్టం చేశారు.అదే విధంగా రెండు ఎమ్మెల్యే స్థానాలను ఎక్కడా కేటాయించాలనే నిర్ణయాన్ని కూడా ప్రకటిస్తామని హామీ ఇచ్చారని నరసింహాచారి పేర్కొన్నారు.అదే విధంగా రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలిపించేందుకు అందరూ కూడా కృషి చేయాలని వారు సుచించరన్నారు.వారి వెంట విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మహిళా సెక్రెటరీ సుజాత,ఒంగోలు జిల్లా మహిలాధ్యక్షురాలు కే సోనాక్షి,గట్టు శ్రీనివాసులుచారి, నందవీర ప్రసాద్,బొల్లాపల్లి సిద్దు, ధనాల్ కోట శోభన్ బాబు లు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను ఆదుకుంటా

## - పలువురు వైకాపా నాయకులు టిడిపిలో చేరిక

## -టిడిపి ఇన్చార్జి పుట్ట సుధాకర్ యాదవ్





**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బాలాయపల్లె గ్రామానికి చెందిన పలువురు, దువ్వూరు మండల కేంద్రమైన దువ్వూరు గ్రామానికి చెందిన వైకాపా నుండి తెలుగుదేశం పార్టీ లో పలువురు మైదుకూరు టిడిపి ఇన్చార్జ్, మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్,మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణరెడ్డిల ఆధ్వర్యంలో చేరారు. సుధాకర్ యాదవ్ పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువ వేసారు. ఆదివారం దువ్వూరులో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధిలేదు,ఉద్యోగ, ఉపాధి లేదు. ప్రజలపై బాదుడే బాదుడు, పన్నులభారం ఈ ప్రభుత్వం చేస్తుందని ప్రజలేత్వరలో బుద్ధిచెపుతారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. టిడిపిపైఉన్న నమ్మకంపై పార్టీలో చేరిన వారందరికీ నేను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. పార్టీలో చేరిన వారందరూ రాబోవు ఎన్నికలలో కష్ట పడి పని చేసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గా నన్ను గెలిపిస్తే వచ్చేది మన టిడిపి ప్రభుత్వం కాబట్టి నేను కూడా ఈరోజు ఎవరైతే పార్టీ కోసం, నాకోసం కష్ట పడతారో వారికి పార్టీతోపాటు నేను అన్నివిధాలుగా, అన్నిరకాలుగా మీకు సహాయ సహకారాలుతో పాటు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీ లో చేరినవారు. దువ్వూరు 10 వ వార్డు సభ్యులు పెంచికలపాటి వెంకటసుబ్బయ్య అయన అనుచర వర్గం చేరారు. అలాగే గాల్లకుంటా ఖాదర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.బాలాయపల్లె గ్రామానికి చెందిన పిప్పల రామకుమార్ రెడ్డి ఆయన వర్గం టిడిపిలో చేరారు. వీరందరికీ పుట్టా సుధాకర్ యాదవ్ టిడిపి కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం 21,22 వార్డుల నందు భవిష్యత్తు గ్యారంటీ టిడిపి కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే వాగ్దానాలను ప్రజలకు తెలియజేశారు .మండల టిడిపి అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, రైతునియోజకవర్గ అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి, పాపినేని రాంబాబు, అందే శ్రీనివాసులు, తాహర్ హుస్సేన్, గంగిరెడ్డిగారి భాస్కర్ రెడ్డి,చింతకుంట మాజీ సర్పంచ్ హుస్సేన్ షా, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అద్భుత ఆధ్యాత్మిక కట్టడం అయోధ్య రామమందిరం

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రపంచంలోనే గొప్ప ఆధ్యాత్మిక కట్టడం అయోధ్య రామ మందిరమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక రామాలయాల్లో బిజెపి నాయకులతో కలసి పట్టు వస్త్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ 500 ఏళ్ల రామభక్తుల కల నెరవేరబోతుందన్నారు. ఈనెల 22న ప్రజందరూ దీపావళి నిర్వహించాలని కోరారు. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం రామభక్తులు, కరసేవకులు, అధ్యాత్మికవేత్తలు వివిధ రకాలుగా ఉద్యమాలు చేసి, 4.50 లక్షల మంది ప్రాణ త్యాగం చేశారన్నారు. అలాగే ప్రధాని నరేంద్రమోడీ చొరవతో సుప్రీంకోర్టులో సాక్ష్యాలు చూపించి వారి ఆదేశాల మేర రామమందిరం పూర్తి చేయడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో ప్రతి ఒక్కరూ నిర్వహించనున్న అతిపెద్ద పండుగ అన్నారు. ఇప్పటికే అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు ప్రతి ఇంటికి చేర్చడం జరిగిందని, ప్రతి ఒక్కరూ స్వామి వారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రసార మాద్యమాల ద్వారా వీక్షించి అక్షింతలను తలపై చల్లుకోవాలని సూచించారు. సాయంత్రం 6 గంటలకు ప్రతి ఇంట్లో 5 దీపాలు వెలిగించి దీపావళి నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుస్మా, ప్రసాద్ రెడ్డి, దొంతు సుమన్, సురేష్, నాగ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి యువతి బలవన్మరణం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**రైలు కింద పడి మైనర్ యువతి బలవన్మరణం చెందిన విషాదకర ఘటన కురబలకోట మండలంలో శనివారం సాయంత్రం జరగగా ఆదివారం వేకువ జామున వెలుగు చూసింది. ఇందుకు సంబందించి కదిరి రైల్వే ఎస్ఐ రహీం కథనం మేరకు వివరాలు.. కురబలకోట మండలంలోని సింగన్న గారిపల్లికి చెందిన రైతు శంకర కుమార్తే పల్లవి (15) కు మతి స్థిమితం సరిగాలేక శనివారం సాయంత్రం ఇంటి నుండి ఊరికి సమీపానికి వెళ్ళింది. సుమారు ఆరు గంటల సమయంలో ధర్మవరం వైపు నుంచి తిరుపతికి వస్తున్న ఓ రైలుకు ఎదురుగా నిలబడటంతో రైలు ఢీకొని పల్లవి అక్కడి కక్కడే దుర్మరణం చెందింది. స్థానికుల సాయంతో కుటుంబీకులు సమాచారం అందుకుని కదిరి రైల్వే ఎస్ఐ రహీంకు చెప్పడంతో ఎస్ఐ ఘటన జరిగిన సింగన్న గారిపల్లి వద్దకు వెంటనే చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. పంచనామా అనంతరం పోస్టు మార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేతున్నామని తెలిపారు.

# సగర కులస్తులంతా ఏకతాటిపైకి రావాలి

## - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సగర కులస్తులంతా ఏకత్రాటి పైకి వచ్చి త్వరగా ప్రయోజనకరంగా కళ్యాణ మండపం నిర్మించుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక రెడ్డి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సగర కులస్తుల కళ్యాణ మండపం నిర్మాణానికి 1 ఎకరా 25 సెంట్ల స్థలం కొనుగోలుకు 75 లక్షల విరాళం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సగర కులస్తుల కోరిక మేరకు ప్రొద్దుటూరులో కళ్యాణ మండపం ఏర్పాటు జరగనుందని, ఈ కళ్యాణ మండపం పూర్తయిన తర్వాత తొలి ప్రాధాన్యత సగర కులస్తుల వివాహాలకే ఇవ్వాలని, వారి వివాహాలు లేని తేదీలలో మాత్రమే ఇతర కులస్తులకు అవకాశం కల్పించాలని, సగర కులస్తుల వివాహాలకు కేవలం మెయింటెనెన్స్ ఛార్జీలే వసూలు చేయాలని వివరించారు. ఇతర కులస్తుల వివాహాల ద్వారా వచ్చిన నగదును సగర కులస్తుల సంక్షేమం, అభివృద్ధికే వినియేగించాలన్నారు. ఈ డబ్బు విషయంలో నిజాయితీ, జవాబు దారీగా వుండే సమర్థులకే ఇవ్వాలన్నారు. సంవత్సరం క్రితం సగర కులస్తులకు తాను ఇచ్చిన మాట ఇప్పుడు నిలుపుకున్నానని, తాను ఎవరికైనా మాట ఇస్తే ఆ మాట తీర్చువరకు తనకు శక్తి ఇవ్వాలని పరమేశ్వరుని కోరుకుంటానన్నారు. త్వరితగతిన సగర కులస్తులంతా ఏకత్రాటి పైకి వచ్చి విరాళాలిచ్చి ఈ కళ్యాణ మండపం నిర్మించాలని సూచించారు. రాచమల్లు కులం పేదరికం, మతం మానవత్వం అని, సాయం చేయడమే తనకు తెలుసని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ మహిళా పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ నాయకులు, రాష్ట్ర సగర కార్పోరేషన్ డైరెక్టర్ మురళీ, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు మజ్జారి వీర మోహన్, సంఘం రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు బాలగంగాధర తిలక్, జిల్లా కోశాధికారి జోడు విశ్వప్రసాద్, నాయకులు బండి కిషోర్, సీతంపల్లె రవి, జగన్, వెంకట సుబ్బయ్య, ఖాదరాబాద్ సుబ్బయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## రామాలయాలకు పట్టు వస్త్రాలు



**లింగాల మేజర్ న్యూస్:** సోమవారం భారతదేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అయోధ్య శ్రీ రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి సహకారంతో కడప జిల్లాలోని అన్ని రామాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పించడమైనది .అందులో భాగంగా ఆదివారం లింగాల మండలం లోని అన్ని గ్రామాలలోని రామాలయాలకు పట్టు వస్త్రాలు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం రామమందిర ప్రతిష్టాపన సందర్భంగా అందరు కూడా పాల్గొని ఒక పండుగ లాగా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంపల్లెలో వైసీపీ నుండి వంద కుటుంబాలుటిడిపిలో చేరిక



**కలసపాడు మేజర్ న్యూస్ :**బద్వేల్ నియోజకవర్గ కేంద్రమైన బద్వేల్ మున్సిపాలిటీ నందలి చెన్నంపల్లి గ్రామంలో అధికార వైసీపీకి చెందిన 100 కుటుంబాలు ఆదివారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ యువనేత రితీష్ కుమార్ రెడ్డి ల సమక్షంలో వైసీపీ,నాయకులు ,ప్రతినిధులు, గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి,తోపాటు పెద్దులపల్లె చరణ్ , పెనుగొండ వెంకటరమణ, కూరాకు రామచంద్ర, పెద్దలపల్లె సూర్య, వనం పెంచలయ్య,లు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి పార్టీ అధ్యక్షుడు వెంగలరెడ్డి, మున్సిపాలిటీ నాయకులు నరసింహనాయుడు, పంగా చెన్న కృష్ణారెడ్డి, ఈగ సుబ్బారెడ్డి, కే రామసుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య, ముని రెడ్డి, శివయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యలపట్ల టిడిపి నాయకులకు చిత్తశుద్ధి లేదు -ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్** స్థానిక ప్రజాసమస్యలు, అభివృద్ధి పట్ల మాజీ ఎమ్మెల్యే వరద, ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి చిత్తశుద్ధి లేదని, కేవలం తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం తనపై అపద్దాలు మాట్లాడటం నిందలు మోపడం సరైంది కాదని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగుంట్ల రోడ్డులో రెడ్డి కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున కేవలం అధికార పార్టీ ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రొద్దుటూరులో ఇటీవల బంగారు కొనుగోలు చేసేందుకు వచ్చిన వారిని పోలీసులు సోదా చేసి వారి వద్దఉన్న డబ్బు సీజ్ చేశారని, అలాగే వ్యాపారస్థులు భయభ్రాంతులకు గురి అవుతున్నారని వరద, ప్రవీణ్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల డబ్బులు, వ్యాపారస్థుల డబ్బులు పోలీసులు సీజ్ చేయడం ఏమిటని, వ్యాపారస్థులకు మద్దతుగా తాను ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. పట్టణం లో వ్యాపారస్థులు, ప్రజల డబ్బులు సీజ్ చేయడం బాధాకరం అయినప్పటికీ మంగళవారం డీజీపీని కలిసి పరిస్థితిని వివరిస్తునట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ మురళీ, వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి , దేవి ప్రసాదరెడ్డి, ఓబయ్యయాదవ్, కొండయ్య, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమండ్యం మండలంలో జయచంద్రారెడ్డి సుడిగాలి పర్యటన

### - సినీయర్ నాయకులతో మంతనాలు...



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పెద్దమండ్యం మండలంలో ఆదివారం టీడీపీ నాయకుడు దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి ముందుగా పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని పర్యటన కొనసాగించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి ప్రస్తుత రాజకీయాలపై వారి సలహాలు సూచనలు తీసుకున్నారు. పెద్దమండ్యం మండలంలోని బంద్రేవు పంచాయితీ మందలవారిపల్లికి చెందిన చల్లపల్లి వేణుగోపాల్ రెడ్డి అనంతరం మాజీ ఎంపీపీ దత్తాత్రేయ రెడ్డి( బాబు రెడ్డి) శ్రీరాముల్ను, సిద్దవరం మాజీ టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, కలిచర్ల ఖాదర్ బాషా, ఖయ్యూమ్, తాటిమాకులపల్లి రామకృష్ణారెడ్డి లను కలుసుకొని రాజకీయాల్లో గుర్తింపు తెచ్చుకుని ఉన్న నాయకులను ఆప్యాయంగా పలకరించి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకుని నేటి రాజకీయ పరిణామాలపై చర్చించి పలు సూచనలు సలహాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన వారిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడడానికి కలసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో సీనియర్ నాయకుల సలహాలు సూచనలు పాటించి నేటితరం నిరుద్యోగ యువత భవిష్యత్ ప్రణాళిక కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం అవసరమన్నారు. మా పార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు తంబళ్లపల్లెలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడడానికి ఓ ప్రణాళికాబద్ధంగా అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట ప్రముఖ పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, చిటికి శివారెడ్డి, శంకర్ రెడ్డి, నరసింహారెడ్డి, పజులు, హరీష్, ఎర్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక-కర్షక మైత్రీ బంధానికి కృషిన నిర్మాత లెనిన్




**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** కార్మికవర్గ విముక్తి పోరాటం ఉత్పత్తి చేసిన సిద్ధాంత వేత్తల్లో లెనిన్ మార్క్స్‌కు సరిసమానమైన వ్యక్తి అని వర్గచైతన్యం పైనా,చరిత్రపైనా అధ్య యనంకార్మికవర్గ విముక్తి పోరాటం ఉత్పత్తి చేసిన సిద్ధాంత వేత్తల్లో లెనిన్ మార్క్స్‌కు సరిసమానమైన వ్యక్తి అని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు పట్టణంలోనీ స్థానిక సిపిఎం పార్టీ జెండా స్థూపం వద్ద లెనిన్ చిత్రపటానికి 100వ వర్ధంతి సంద ర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలెనిన్ 1916లో సామ్రాజ్య వాదంపై అద్భుతమైన విశ్లేషణ చేశారు. నేడు, ఒక శతాబ్దానికి పైగా, లెనిన్ వివరించిన సామ్రాజ్యవాదం ప్రాథమిక లక్షణమైన దోపిడీ, అసమానతలు, యుద్ధాలు, విధ్వంసం మరింత ఎక్కువైనాయి. అంతర్జాతీయ విత్తపెట్టుబడి ధ్వంసం చేస్తోంది.యుద్ధాలు, కరువులలో లక్షలాది మంది చనిపోతున్నారు. గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ క్షీణత కారణంగా భూగోళం తీవ్ర ప్రమాదంలో పడింది.లెనిన్ కార్మిక-కర్షక మైత్రీ సిద్ధాంతమూ, దాని ఆచరణ రష్యాలోనే కాకుండా చైనా, వియత్నాం, కొరియా, క్యూబాలో సైతం సోషలిస్టు విప్లవాలు విజయవంతం కావటానికి దారితీసింది. విప్లవాలు విజయ వంతమైన ఈ దేశాలన్నింటిలో, విప్లవ శక్తులు బూర్జువా-భూ స్వామ్య పాలక వర్గాలకు వ్యతిరేకంగాను,ఆ వర్గాలకు వెన కదన్నుగా నిలిచిన సామ్రాజ్యవా దానికి వ్యతిరేకం గాను పోరాటం చేయవలసి వచ్చింది.2000 సంవత్సరంలోతాజాపరిచినసీపీఐ(ఎం) కార్యక్రమం 7.6 పేరాలో "ప్రజల ప్రజాతంత్ర కూటమి ఏర్పడటానికి కార్మికవర్గం, రైతాంగం మధ్య ధృడమైన మైత్రీ బంధం ఉండటం కీలకం, ఆధారం. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడటంలో, విస్తృత ప్రజాతంత్ర పరివర్తన సాధించటంలో ఈ మైత్రీ బంధానికి అత్యంత ప్రాముఖ్యం వుంది.అన్ని విధాలా సామాజిక ప్రగతికి ఈ మిత్రత్వం హామీగా వుంటుంది.విప్లవాన్ని ముందుకు తీసుకుపోవటంలో ఇతర వర్గాల పాత్ర కార్మిక-రైతాంగ కూటమి బలం, స్థిరత్వం మీద ఆధారపడి ఉంది.భారత దేశంలో కార్మిక, కర్షక మైత్రి సామ్రాజ్యవాద వ్యతిరేక స్వాతంత్ర్య పోరాటంలో , అంతకుముందు జరిగిన కార్మికవర్గం, రైతాంగ చారిత్రాత్మక పోరాట సందర్భాలలో అనేకసార్లు వ్యక్తమైంది.

## పేదలను సంపన్నులు చేయడమే చంద్రబాబు నాయుడు ఉద్దేశం - భూపేష్ రెడ్డి



**ముద్దనూరు మేజర్ న్యూస్:** మండలం లోని పెనికలపాడు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మొదటగా గ్రామానికి విచ్చేసిన భూపేష్ రెడ్డికి గ్రామ నాయకులు శాలువాలు కప్పి, గజ మాలలు వేసి,బాణసంచా పేల్చుతూ, చంద్రబాబు ప్రవేశ పెట్టిన పథకల మద్దతుగా కోలాటంతో స్వాగతం పలికిన పెనికల పాడు గ్రామ మహిళలు. అనంతరం నాయకులు, యువకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి బాబు గారు ప్రవేశపెట్టిన మినీమేనిఫెస్టోలోని అంశాలను పొందుపరిచిన కరపత్రాలను పంచుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ఆడబిడ్డ నిధి ద్వారా 18-సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు కుటుంబంలో ఎంత మంది మహిళలున్న ఒక్కొక్కరికి సంవత్సరానికి 18000/-రూపాయలు ఇస్తార న్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000/- రూపాయలు అందిస్తారన్నారు. ప్రతి రైతుకు ఏటా 20000/- రూపాయల ఆర్థిక సాయం అందిస్తారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండరులు ఫ్రీగా అందిస్తారన్నారు.



స్త్రీలకు ఉచితబస్సు ప్రయాణం కల్పించా రన్నారు. పేదలను సంపన్నులు చేయడమే చంద్రబాబు నాయుడు ఉద్దేశమన్నారు. రానున్న 2024 - ఎలక్షన్లలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని, జమ్మలమడుగులో తనని ఏమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివనాథ్‌రెడ్డి,యర్రగుంట్ల ఇంచార్జ్ జయరామి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి నాయకులు బాబు, అంజి,వేణుగోపాల్, శంకర్, సునీల్, సుబ్బారాయిడు, నరేష్, నరేష్, జనర్దన్, శ్రీను,తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ మండల కన్వీనర్ జగదీశ్, జనసేన పార్టీ యువ సైన్యం, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# సరస్వతి అస్ బెస్టోస్ ఉద్యోగస్తుల ఆత్మీయ కలయిక

## ఉద్యోగస్తుల ఆరోగ్య భద్రత విషయంలో వైయస్ ప్రకాష్ రెడ్డిది రాజీలేని మనస్తత్వం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలో ఎంతో ఘన చరిత్ర కలిగిన సరస్వతి ఆస్ బెస్ట్ స్ కంపెనీ నందు అనేక సంవత్సరాలు విధులు నిర్వహించినటువంటి ఉద్యోగస్తులు ఆదివారం ఆత్మీయ కలయిక నిర్వహించారు. వాటిలో భాగంగా పులివెందులలోని సిఎస్ఐ చర్చి ఆవరణలో గల కొండారెడ్డి రాజమ్మల ఫంక్షన్ హాల్ నందు సంస్థ అధినేత వైయస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ మనోహర్ రెడ్డి వైయస్ ప్రతాపరెడ్డి మరియు వైయస్ జోసఫ్ రెడ్డిల, వైయస్ మధు రెడ్డి ముఖ్య అతిథులుగా ఆదివారం ఉద్యోగస్తుల ఆత్మీయ కలయిక సమావేశాన్ని హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశంలోని అండర్ గ్రౌండ్ మైనింగ్ వ్యాపారాలు నిర్వహించే ఐదుసంస్థలలో ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలోని సరస్వతి ఆస్ బెస్టోస్ అత్యంత పేరెన్నిక గలదని ఆనాటి కాలంలోనే అటు ప్రభుత్వ నిబంధనలు పాటించడంలోనూ ఇటు ఉద్యోగస్తుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూనే ఉద్యోగస్తుల భద్రత మరియు ఆరోగ్య విషయ లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వారి సంక్షేమానికి కట్టుబడినది వైయస్ ప్రకాష్ రెడ్డి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా తమ సుదీర్ఘ విధినిర్వహణలో ఎదుర్కొన్నటువంటి సంఘటనలను గుర్తుతెచ్చుకొని సహుద్యోగులతో ఎంతో ఉల్లాసంగా ఆనందంగా గడపగా హాజరైనటువంటి మాజీ ఉద్యోగస్తులందరికీ జ్ఞాపకలతో కూడినటువంటి మెమెంటోలను అందించి విందు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి అస్ బెస్టోస్ మాజీ ఉద్యోగులు కార్య నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



# పూర్వ విద్యార్థుల కలయిక...



**పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995/96 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత పాఠశాలలో కలుసుకున్నారు.చదువుచెప్పినఉపాధ్యాయులు గురుమూర్తి జయమ్మ శివశంకర్ బాలసంజీవు లను దుశ్శాలువాలతో సన్మానించారు. పాఠశాల ఆవరణంలో పాతజ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం విందు భోజనం ఏర్పాటు చేసిఅందరూ కలిసి భోజనం చేశారు. పాఠశాల అభివృద్ధి కొరకు కృషిచేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు సులేమాన్, చంద్ర మోహన్, రెడ్డిబాష, శంకర్ రెడ్డి, ఫైరోజ్, రవీంద్ర, శ్రీకాంత్ కుమార్ రెడ్డి, గౌరీశంకర్ రెడ్డి, శ్రీవల్లి, నిర్మల, ప్రియాంక,లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ భాషపై పట్టు సాధించాలి

## ప్రధాన ఆచార్యులు ముఫ్తీ మాసూమ్ సాహెబ్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని పెద్ద మదర్సాలో ఆదివారం జరిగిన ఉర్దూ సదస్సులో పాశ్చాత్య భాష పై ప్రేమలో మాతృ భాష అయినా ఉర్దూ భాష పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని , మన భారతీయ సంస్కృతి ఆచార వ్యవహారాలు మరచి పాశ్చాత్య పోకడలు అలవరించుకుంటున్నారని, పిల్లవాడు మాతృ భాష నేర్చుకుంటే తన మనసు లోని ఫీలింగ్స్ ను వ్యక్తపరచగలడని అందుకే నేడు ఒకరికొకరు అర్థం చేసుకోలేక కుటుంబ వ్యవస్థలు క్షీణించిపోతున్నాయని, ఉపాధ్యాయులు పిల్లల్లో మాతృభాష పట్ల ప్రేమను పెంపొందించాలని తద్వారా పాఠశాలలు బలపడతాయని కుటుంబ వ్యవస్థల్లో ప్రేమా వాత్సల్యం పెంపొందుతాయని , మాతృభాష తీయదనాన్ని ఆస్వాదించలేకపోతున్నారని అందుకు ఉపాధ్యాయులు మొదటి మెట్టుగా పాటుపడాలని జిల్లా స్థాయిఉర్దూ సదస్సులో పెద్దమ దర్సా ప్రధాన ఆచార్యులు ముఫ్తీ మాసూమ్ సాహెబ్ పేర్కొన్నారు. ఉర్దూ ప్రత్యేక డిఎస్సీలునిర్వహిచాలని,ఉర్దూలైబ్రరీలు నిర్వహిం చాలని, రాష్ట్ర ఉర్దూ అకాడమీకి నిధులు కేటాయిం చాలని, ఉర్దూ పాఠశాలల పటిష్టత, బలోపేతానికి ప్రతి ఉర్దూ ఉపాధ్యాయుడు ఒక సైనికుడిలా పనిచేయాలని, సమయపాలన సమయస్ఫూర్తితో సేవాభావంతో ఉపాధ్యాయులు పనిచేయాలని వక్తలు కోరారు. కార్యక్రమంలో అంజుమన్ తరఖ్ఖి ఉర్దూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాషిమ్, రూట ప్రధాన కార్యదర్శి సబాతుర్ రెహమాన్, ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి జక్రియా బాష, డైట్ ఆచార్యులు అసదుల్లా, విశ్రాంత డైట్ ఉర్దూ ఆచార్యులు షఫీ ఉల్లా ఖాన్, జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రధాన ఆచార్యులు రహీమ్ బేగ్, అలీ నవాజ్ ఖాన్, నిసార్ అహ్మద్, మదర్సా సెక్రటరీ ఖారీ షాకిరుల్లా , హిదాయతుల్లా , ఉర్దూ కవులు డాక్టర్ ఇమామ్ ఖాసిం, డాక్టర్ నఖీ ఉల్లా, ఉర్దూ గాయకులు మున్షీ రహమతుల్లా , తదితర ఉర్దూ సంఘ బాధ్యులు, ఉర్దూ ప్రేమికులు, జిల్లాలోని 200 మంది ప్రభుత్వ, ప్రైవేటు ఉర్దూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలకు ఘనసన్మానం

## – హాజరైన జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మండలంలోని తట్టివారిపల్లి నందు ఆదివారం వైఎస్సార్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి నిస్సార్ అహ్మద్ మరియు మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు,నియోజకవర్గంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా,రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ దండాల రవిచంద్రా రెడ్డి హాజరయ్యారు. ఇందులోభాగంగానిస్సార్ అహ్మద్,బి.నరేష్ కుమార్ రెడ్డిలని ఎస్.ఏ.కరీముల్లా మరియు దండాల రవిచంద్రా రెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.జగన్‌పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు.త్వరలో ఏపీలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో, మదనపల్లె నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి అఖండ విజయం ఖాయమని వారు స్పష్టం చేశారు.వైసిపి నాయకులు,కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని వెల్లడించారు.

# విద్య ద్వారానే ఉన్నత స్థానాలు

## ప్రతిభా పుస్కారాల ప్రదానంలో ప్రముఖులు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** విద్య ద్వారానే ఉన్నతస్థానాలు చేరుకునే అవకాశం ఉందని, కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు , గురువులకు సమాజానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ బడిగించల జయలక్ష్మి, శ్రీమత్ అహోబిల తొగటవీర క్షత్రియ అన్నదాన సత్రం అధ్యక్షులు పల్లా శేషయ్య, సెంట్రల్ జిఎస్టి కడప సూపరింటెండెంట్ గొరిగే శివ శంకర్ లు విద్యార్థులకు పిలుపునిచ్చారు. జమ్మల మడుగు తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు వారు ఆదివారం ప్రతిభా పురస్కారాల క్రింద నగదు,జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలుఅందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను, సృజనాత్మక శక్తిని వెలికి తీయడంలో ఇలాంటి ప్రతిభ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్య ద్వారానే అసమానతలు కూడా రూపుమాపవచ్చు అని తెలిపారు. కష్టపడి చదివితేనే కోరుకున్న స్థానాలను చేరుకోవచ్చు అన్నారు. పేద విద్యార్థులకు విద్య ఒక వరమని, ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణ ,అంకితభావం, పట్టుదలతో చదివి సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారు ఇతరులకు చేయూత అందిస్తే మరింతగా రాణించే అవకాశం ఉందన్నారు. విరివిగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న జమ్మల మడుగు తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.కాగా ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వేరువేరుగా ప్రథమ ,ద్వితీయ , తృతీయ బహుమతుల కింద రు5116,రు3116,రు2116లతోపాటు,ప్రోత్సాహక బహుమతు ల క్రింద 21మందికి రు 1116 లు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బండారు సూర్య నారాయణ ,బందా శంకర్, కోశాధికారి కుండా భాస్కర్ ,కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు , ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, జమ్మల మడుగు తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షులు కవలా రామయ్య, ప్రధాన కార్యదర్శి చౌడంపుణ్యమూర్తి,కోశాధికారి వంకం పద్మనాభం, కళ్యాణమండపం, దేవస్థానం అధ్యక్షులు గంజికుంట తిరుమల దాసు, ప్రొద్దుటూరు తొగట వీర క్షత్రియ కళ్యాణమండపం అధ్యక్షులు బండారు రఘురామయ్య, మో రగుడి సర్పంచ్ చౌడం జొల్లుకొండయ్య,వంకం లక్ష్మీనారాయణ ,ముప్పూరి సుబ్బయ్య, వంకం మురళి, మద్దకం ధనుంజయ, ఉమ్మడిశెట్టి వెంకటేష్, తిప్పాబత్తిన గోపాల్ దాస్, బడిగింజలరామకృష్ణ,కాటా రామదాస్, బడిగింజల చంద్రమౌళి, పల్లా జ్వాలావతి పెద్ద సంఖ్యలో తొగటవీర క్షత్రియ కులబాంధవులు పాల్గొన్నారు.



# గణేష్ రాయల్స్ ఎంసిసి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన సీఐ మస్తాన్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణంలోని పెప్సీ గ్రౌండ్స్ లో గణేష్ రాయల్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీర దృఢత్వానికి అవసరమని తెలిపారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సాధారణం అని ,క్రీడల్లో పట్టుదలతో రాణించాలని తెలిపారు. ఈ టోర్నమెంట్లో 36 జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఫస్ట్ ప్రైజ్ స్పాన్సర్ గా మైదుకూరు ఆర్యవైశ్య అధ్యక్షులు సూరిశెట్టి వెంకట ప్రసాద్ గుప్తా మొదటి బహుమతి 50వేల 16 రూపాయలు, సెకండ్ ప్రైజ్ ధనపాల సందీప్ రాయల్ రెండవ బహుమతి 30 వేల16 రూపాయలు, ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సై రమణ, టిడిపి నాయకులుపాశం మారుతి, లాయర్ కామనురు శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



## వార్డు ప్రజలకు సేవలు అందించడమే నా కర్తవ్యం

– నూతన వీధి దీపాల ఉపకరణాలు అందజేత

– జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోగల నాలుగవ వార్డులో జెసిఎస్ఇన్చార్జి ,నాల్గవవార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ వార్డు ప్రజలకు సేవలు అందించడమే తన కర్తవ్యం గా భావిస్తూ,వార్డ్ లోవీధి దీపాల సమస్యల తో ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఆలోచన తన సొంత నిధులతో 4వ వార్డ్‌లో పార్నపల్లి కిషోర్ 25 వేల రూపాయల విలువ చేసే వీధి దీపాల విద్యుత్ ఉపకరణాలు అయిన కేబుల్ వైర్ ,స్విచ్ లు, ఎల్ఇడి లైట్లు, క్లాంప్ లు, పైప్ లను సచివాలయం లైన్ మెన్ శంకర్ రెడ్డికి అందజేశారు. వార్డ్‌లో ఏ సమస్యా ఉన్న ప్రజలు తమకు తెలియచేస్తే వైఎస్ మనోహర్ రెడ్డి ,ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడం జరుగు తుంది అని తెలియచేశారు. వీటన్నిటిపై వార్డు ప్రజలు స్పందిస్తూకౌన్సిలర్ ప్రజా సమస్యలపై స్పందిస్తున్న తీరును చూసిస్థానికప్రజలుహర్షంవ్యక్తంచేస్తూ,అదేవిధంగా పులివెందుల మున్సిపాలిటీపరిధిలోఉన్నప్రజా ప్రతినిధుల ప్రతి వార్డు ప్రజలకు ప్రజా సమస్యలపై సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలియజేశారు.



## శ్రీశ్రీశ్రీ మహా కాళి అంకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న రెడ్యం కుటుంబం

తెలుగు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్న రెడ్యం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామంలో భక్తుల కొంగు బంగారంలా వెలసిల్లే అమ్మలగన్న అమ్మ శ్రీ శ్రీశ్రీ మహాకాళి అంకాలమ్మ అమ్మవారిని ఆదివారం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, కుమారుడు రెడ్యం వెంకట సాయి ప్రత్యూష్ రెడ్డి, కుమార్తె శ్రీమతి బి.మౌనికా రెడ్డి, మనవరాళ్లు రియా రెడ్డి, విన్సారెడ్డి లు, పులివెందుల తెదేపా నేత విజయ్‌లు దర్శించుకున్నారు. ఆలయ పూజారి గువ్వలగంగాధర్‌స్వామి వారిని సన్మానించి తీర్థప్ర సాదాలు అంద జేశారు.ఈ సందర్భంగారెడ్యం మాట్లాడుతూప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, రైతాంగం పాడి పంటలతో కళకళలాడాలని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు.

## వన్ టౌన్ సీఐగా బాలకృష్ణ

**మదనపల్లి మేజర్‌న్యూస్ :** మదనపల్లి వన్ టౌన్ సీఐగా బాల కృష్ణ ఆదివారం బాధ్యతలు స్వీకరిం చారు.జిల్లాఎస్పీకృష్ణ రావు ఉత్తర్వుల మేరకు గతంలో కంభంవారిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పని చేస్తున్న బాలకృష్ణనుఎస్పీఆదేశాలతో మదన పల్లి ఒకటవ పట్టణ రెండవ ఎస్ఐ గా విధుల్లో చేరారు. నేరాల నియం త్రణకు కృషి చేస్తానని తెలిపారు.



బాధ్యతలు చేపడుతున్న బాలకృష్ణ

## ఈనెల 28న వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ కార్యాలయం ప్రారంభోత్సవం

– వాల్మీకి సంఘం ఏపి వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఈ నెల 28వ తేదీ (ఆదివారం) మదనపల్లి పట్టణం నందు వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు పేర్కొన్నారు.ఆది వారం వాల్మీకి సంఘం కార్యాలయం ప్రారంభోత్సవ ఆహ్వాన కార్యక్రమ నిర్వహణపై స్థానిక నక్కలదిన్నె షటిల్ కోర్టు నందు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ వాల్మీకుల విద్య, వైద్య, ఉపాధి,ఆర్థిక,రాజకీయ, సాంస్కృతిక,సామాజిక, చైతన్యం – అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వాల్మీకుల అభ్యున్నతికి కృషి చేస్తున్నా మన్నారు.ఇకమీదట మరింత అందు బాటులో ఉండి వాల్మీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతో వాల్మీకి సంఘం ఆంధ్ర ప్రదేశ్ మదనపల్లి నియోజకవర్గ కార్యాలయాన్ని ఈనెల 28 ఆదివారం అన్నమయ్య జిల్లా,మదన పల్లె పట్టణం పి అండ్ టి కాలనీ,శ్రీరామ్ నగర్ కాలనీ నందు ప్రారంభించడం జరుగుతుందన్నారు .ఇకపై వాల్మీకి సంఘం ఉచిత సర్టిఫికెట్లను వాల్మీకి కుల బాంధవులు కార్యాలయంలో పొందవచ్చని, వాల్మీకుల ప్రధాన డిమాండ్ ఎస్టీ పునరుద్ధరణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వాల్మీకి సంఘం కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వాల్మీకి కుల బాంధవులు,ప్రజలుపాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్ర మంలో వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సద్దల జయసింహ,మదనపల్లి పట్టణ అధ్యక్షులు వలసల మంజునాథ్,35 వార్డ్ అధ్య క్షులు నరసింహులు,రెండవ వార్డ్ మహిళా అధ్యక్షు రాలు అరవ నిర్మలమ్మ,34వ వార్డు అధ్యక్షులు వలసల శ్రీనివాసులు,ఒకటో వార్డు యువత అధ్యక్షులు అర్జున్,కురబలకోట మండలం దొమ్మ న్నబాయి అధ్యక్షులు యనమల రమణ, టి.బైరామ్, మాలేపాడు ఉపాధ్యక్షులు నాగరాజ,శివారుపల్లి అధ్యక్షులు నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన రాయచోటి గుది మారుతి క్రికెట్ టోర్నమెంటు



**అన్నమయ్య బ్యూరో,మేజర్‌న్యూస్ :** రాయచోటి నియోజకవర్గ గుది మారుతి క్రికెట్ టోర్నమెంటు సంక్రాంతి పండగ కార్యక్రమంలో భాగంగా గుదె మారుతి పౌండేషన్ చేర్మేన్ గుది మారుతి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గంలో అన్ని మండలాలోని జట్లులు క్రికెట్ పోటీలు ఘనంగా ముగిసాయి, దాదాపు 52 జట్లు పాల్గొన్నాయి, ఈ క్రికెట్ పోటీలలో ఫైనల్ లో ఆగ్రి ఆర్మి వాసేస్ సద్దామ్ 11 తలపడగా సర్దార్ 11 ఫైనల్ లో ఘన విజయం సాధించి గుది మారుతి పౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా గుదె నాగార్జున, జ్ఞానేంద్ర రెడ్డి, గజ నాయుడు చేతులమీదుగా విజేతగా నిలిచిన సద్దాం 11టీంకు 50,016 వేల రూపాయలు గుది మారుతి పౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ కప్పును అందజేశారు,అలాగే రన్నర్‌గా నిలిచిన అగ్రి ఆర్మీ టీం కు 25,116 వేల రూపాయలు కప్పును బహుమతిని అందజేశారు , ఫైనల్ మ్యాచ్ మరియు టోర్నమెంట్ మొత్తం అద్భుతంగా రాణించిన ఆటగాడు పఠాన్ ఫూమేజ్ ఖాన్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మాన్ ఆఫ్ ది సీరియస్ గా ఎన్నిక చేసి ట్రోఫీ బహుమతిని అందజేశారు. గుది మారుతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ అద్భుతంగా నిర్వహించిన ఆర్గనైజర్స్ పుచ్చలపల్లి పణి కుమార్ గార్లను ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తదితరులు రాము ,ఆనిల్ , వెంకట్రామ ప్రసాద్, దేరంగుల ఆనిల్ , శ్రీను, నవీన్ పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో పనిచేయడం గర్వకారణం

ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు – సీఐ రామాంజనేయులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం అయినటు వంటిపులివెందులలో పనిచేయడం గర్వకారణంగా ఉందని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేయడం జరుగుతుంది సీఐ రామా ంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎస్. రామాంజనేయులు అనే నేను 14.06.2021 నుంచి 21.01.2024 వరకు ఇన్స్పెక్టర్‌గా పులివెందుల ఎస్ ఈ బి స్టేషన్ లో పనిచేశాను.అయితే2024లో జరగబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిపిన బదిలీలలో భాగంగా కర్నూలు జిల్లా కోడుమూరు ఎస్ ఈ బి స్టేషన్ కు బదిలీ కావడం జరిగింది. ఇందులో భాగంగా ఆదివారం నేను పులివెందుల ఎస్ ఈ బి స్టేషన్ నుంచి రిలీవ్ అయ్యాను. పులివెందుల ఎస్ ఈ బి స్టేషన్ ఎస్.ఐ కళ్యాణ్ కుమార్‌కి, సిబ్బందికి స్టేషన్‌పరిధిలోఉన్నఐదు మండలాల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వారికి, ప్రజా సంఘాలకు, స్వచ్ఛంద సంస్థలకు అందరికి పేరు పేరునాధన్యవాదాలు. మీ అందరి ప్రోత్సాహముతో మరింత రెట్టింపు ఉత్సాహముతో పనిచేశాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిజగన్మోహన్‌రెడ్డిప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో విజయ వంతంగా రెండు సంవత్సరాల,7నెలలుపనిచేయడం చాలా గర్వంగా ఉన్నది. పులివెందుల ఎస్ఈబిస్టేషన్‌లో పని చేయడంనాఅదృష్టంగా భావించడం జరుగుతుం దని సిఐ రామాంజనేయులు పేర్కొన్నారు

## పశువైద్య శిబిరం – ఎయిడ్స్ మీద అవగాహన ర్యాలీ



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందులలోని"ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల"కు చెందిన నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలం టీర్లు "జాతీయ సేవ పథకం"లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 17 జనవరి నుండి 23 జనవరి వరకు లింగాల మండలంకు చెందిన ఇప్పట్ల గ్రామంలో 'ప్రత్యేక శిబిరాన్ని' నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు గ్రామంలో పశు వైద్య శిబిరం మరియు ఎయిడ్స్ మీద అవగాహన ర్యాలీ ఆదివారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు మహమ్మద్ యూనస్, సుబ్బరాయుడు, దనుంజయ రెడ్డి, నరేంద్ర, నరేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు టీకాలు, పి.పి.ఆర్ టీకాలు, ఎఫ్ అండ్ డి టీకాలు, నట్టల నివారణ మందు, కొన్ని గర్భ నిర్ధారణ పరీక్షలు, మరికొన్ని జనరల్ కేసస్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసారు. గ్రామస్తుల అడిగిన కొన్ని పశు వ్యాధి సమస్యలకు పశు వైద్యులు పరిష్కారాలు తెలిపారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి మీద ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్‌డీన్‌డాక్టర్ఎమ్.ఎస్.బేగ్ మార్గదర్శక త్వంలో జరుగుతున్నదని కళాశాల జాతీయ సేవ పథకము కార్యక్రమ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన , గ్రామస్తులు, కళాశాల జాతీయ సేవ పథకము కార్యక్రమ అధికారులైన డాక్టర్ నివేదిత మరియు శ్రీమతి నజ్మా, అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్ నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు



# తుమ్మలపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

### ఒక్కొక్కరికి 18 వేల రూపాయలు ఇస్తారు: భూపేష్ రెడ్డి



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించిన జమ్మలమడుగు నియోజవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డికి ప్రజల నుంచి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన నాయకులు యువకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో లోని అంశాలను కరపత్రాలను పంచుతూ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి అయితే ఆడబిడ్డ నీది ద్వారా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు కుటుంబంలో ఎంతమంది మహిళలు ఉన్నా ఒక్కొక్కరికి సంవత్సరానికి 18 వేల రూపాయలు ఇస్తామన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమందిపిల్లలుచదువుతున్నవారందరికీ ఒక్కొక్కరికిఏడాదికి15వేల రూపాయలు అందిస్తామన్నారు. ప్రతి సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఫ్రీగా అందిస్తామన్నారు.స్త్రీలకుఉచితబస్సుప్రయాణం కల్పిస్తామని,పేదలనుసంపన్నులుచేయడమే చంద్రబాబు నాయుడు ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ జయరామిరెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి ఎర్రగుంట్ల మండల తెలుగుదేశం పార్టీ బాధ్యతలు మోహన్ రెడ్డి, జనసేన పార్టీ మండల కన్వీనర్ జగదీష్, తుమ్మలపల్లి గ్రామ నాయకులు గంగాధర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకట శివారెడ్డి, సురేంద్రరెడ్డి, సునీల్ వెంకటరమణారెడ్డి గంగా కుమార్, పవన్ కుమార్ రెడ్డి,సునీల్ కుమార్ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ కంపెనీల డ్రైవర్స్, హెల్పర్స్ పై నిరంకుశత్వ దోరణిని విడనాడాలి

### జేఏసీ ప్రెసిడెంట్ క్రిష్ణ, సెక్రటరీ ఎస్. షరీఫ్ హుస్సేన్



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఆయిల్ కంపెనీల డ్రైవర్స్, హెల్పర్స్ పై నిరంకుశత్వ దోరణిని విడనాడాలి జేఏసీ ప్రెసిడెంట్ ఇ. క్రిష్ణ, సెక్రటరీ ఎస్. షరీఫ్ హుస్సేన్ లు తెలిపారు. విజయవాడలో కొండపల్లి హెచ్పీసీఎల్ డిపోలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం మరియు గ్యాస్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ మొదటి సారిగ ఆంద్రప్రదేశ్ లో ఉన్నటు వంటి ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీల్, మూడు కంపెనీల గ్యాస్ మరియు ఆయిల్ డిపోల యూనియన్ నాయకులతో మొట్ట మొదటి సారిగ జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ )గా ఏర్పడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టినటువంటి (106-2) చట్టాన్ని రద్దు చేయాలన్నారు. గడిచిన కరోనా కష్టకాలంలో గ్యాస్ మరియు ఆయిల్ సరఫరా కోసం ప్రాణాలకు తెగించి డ్యూటీలు చేసిన తగిన గుర్తింపు లంబించలేదన్నారు. రాష్ట్రంలో అన్ని ఆయిల్ కంపెనీల డ్రైవర్స్ హెల్పర్స్ పై చూపిస్తున్నటువంటి నిరంకుశత్వ దోరణిని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటి పరిస్థితులకు అనగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తగిన జీత భత్యాలు తమకు అందడం లేదన్నారు. దేశానికి రైతు, సైనికుడు ఎంత ముఖ్యమో రవాణా చేసే డ్రైవర్ కూడా అంతే ముఖ్యం ఇవన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైవర్ల యొక్క జేఏసీ స్థాపించడం జరిగిందని రాబోవు రోజుల్లో తమ కార్యచరణ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తామని వారు తెలిపారు. **నూతనంగా ఎన్నికైన జేఏసీ:** ఆంద్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీల్, మూడు కంపెనీల గ్యాస్ ఆయిల్‌డిపోలయూనియన్‌నాయకులతో ఆదివారం మొట్ట మొదటి సారిగ జేఏసీ ఏర్పడింది. జేఏసీ ప్రెసిడెంట్ గా ఇ. క్రిష్ణ, వైస్ ప్రెసిడెంట్‌గా ఆన్సర్, సెక్రటరీగా ఎస్. షరీఫ్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీగా సీ.హెచ్. చల్లా రావు, ట్రెజరర్‌గా ఎస్. జయ వర్మ, జాయింట్ ట్రెజరర్‌గా శ్రీనివాసులు రెడ్డి, సభ్యులుగా ఎం. క్రిష్ణ, కే. శ్రీనివాసులు, డి. అబ్రహం, ఎస్. చంద్రశేఖర్, ఎస్.కే జాన్ బాషా, అన్వేష్, బి. కిరణ్ బాబు, టి. దస్తగిరి, అడ్వైజర్ గా బి. మల్లేష్ నాయక్ లు నియమితులయ్యారు.

# అన్నమయ్య జిల్లాలో అంబరాలంటిన సంబరాలు

### - వైయస్ షర్మిల పీసీసీ అధ్యక్ష పదవీ ప్రమాణ స్వీకారం - రాహుల్ గాంధీని ప్రధాని చేసుకోవడమే లక్ష్యం



**రాయచోటి ,మేజర్ న్యూస్:** వైయస్ షర్మిలమ్మ తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా విజయవాడలోని ఆంధ్ర రత్న భవనంలో పిసిసి అధ్యక్ష పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి ఉపాధ్యక్షుడు దర్బార్ బాష, డిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా సెక్రెటరీ యహియా భాష, మాజీ పట్టణ అధ్యక్షుడు శర్వాణి ఫారుక్‌లు కలసి ఎంతో ఉత్సాహంగా కేక్ కట్ చేయగా, అంతే ఉత్సాహంగా, ఉల్లాసంగా నియోజకవర్గ కేంద్రం తంబళ్లపల్లెలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సర్థాజీ మహ మ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకుడు ఫయాజ్, మండల మీడియా చైర్మన్ ఆధార్ షరీఫ్, యూత్ లీడర్ ఖలీల్ ,ఆమీన్,రిహాన్ లు కాంగ్రెస్ శ్రేణులు ఆనం దంగా కేక్ కట్ చేసి సంబరాలు జరు పుకున్నారు. అదేవిధంగా కోడూ రు నియోజకవర్గంలోనికాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మగ్బుల్ భాష ఆధ్వర్యంలో డిసిసి ఉపాధ్యక్షురాలు ఆఫ్రిన్,సర్తాజ్ బేగం, షేక్ ముష్టక్, మహబూబ్ బాషా, రిహాన్ లు తమ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకట్ చేసి ఆదివారం పండగ చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రాకతో మదనపల్లి, పీలేరులో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుపు కుని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షర్మిలమ్మ పిసిసి ప్రెసిడెంట్ పదవి చేపట్టడం మాకెంతో ఆనందంగా ఉంది. మేమంతా ఆమె వెంటనే నడుస్తాం. షర్మిలమ్మ ఆదేశిస్తే అన్నమయ్య జిల్లాలో ఎప్పుడు ఎటువంటి కార్యక్రమం అయినా నిర్వహించికాంగ్రెస్‌పార్టీకి ముందుకు తీసుకెళ్ల డానికి సిద్ధంగా ఉన్నమన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని కుర్చీలో కూర్చోబెట్టినంత వరకు మనమంతా సైనికుల్లా పనిచేస్తామని వారు సంబ రాలు జరుపుకొని పార్టీ అధిష్టానానికి ఒక భరోసా ఇచ్చారు.ఆదివారం విజయవాడలో జరిగిన వైయస్‌షర్మిలపిసిసిఅధ్యక్ష పదవి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాలోని నియోజక వర్గాల కన్వీనర్లు షేక్ అల్లా బకాష్, రెడ్డి సాహేబ్, లీలాశ్రీనివాస్, రామచంద్రారెడ్డి, కోడూరు నియోజ కవర్గ నాయకురాలు గోసాల వీధి, రాష్ట్ర అధికార ప్రతినిధి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పాఠశాలలో కలుసుకున్న పూర్వపు విద్యార్థులు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం చౌడ సముద్రం ఉన్నత పాఠశాలలో 1976 - 77 సంవత్సరంలో పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వపు విద్యార్థులు ఆదివారం చౌడసముద్రం పాఠశాలలో కలిశారు. 47 సంవత్సరాల తరువాత కలుసుకున్న వీరి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.సుదీర్ఘప్రాంతాలనుండిచిన్ననాటిస్నేహితులను కలుసుకునేందుకు ఉదయం 10 గంటలకే పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాలలో చిన్ననాటిచదువుకున్నపాఠాలగురించి, ఆడుకున్న ఆటల గురించి ఒకరినొకరు నెమరు వేసుకున్నారు. ఏరా ఏం చేస్తున్నావు, ఎలా ఉన్నావు, ఎంతమంది పిల్లలు, పిల్లలు ఏం చదువుతున్నారు, ఉద్యోగాలు చేస్తున్నారా అంటూ ఒకరినొకరు తమ కుటుంబ విషయాల గురించి చర్చించుకున్నారు. పాఠశాలలో విద్యాబుద్ధులునేర్పించినఉపాధ్యాయులగురించి నెమరు వేసుకు న్నారు. మధ్యాహ్నంఅందరూకలిసిపాఠశాలలోనేకలసివిందు భోజనాలు చేశారు. సాయంకాలంవరకు పాఠశాల ఆవరణంలోనే సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలోపూర్వపువిద్యార్థులునాగరాజు,గుర్రప్పనాయుడు, కృష్ణప్ప, మల్లప్ప,వెంకటరెడ్డి, మాలతి, సుశీల, వేణుగోపాల్,అబ్దుల్, రసూల్, ఖాదర్బాషా, ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయురాలు అశ్విని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అందరూ చదవాల్సిన పుస్తకం రామలల్ల ప్రాణ ప్రతిష్ఠ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ తప్పక చదవాల్సిన పుస్తకం రామలల్లప్రాణప్రతిష్ఠఅనిభారతీయజనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డితెలిపారు. నేడు అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రతిష్ట సందర్భంగా జాగృతి పత్రిక వారు రామలల్ల ప్రాణ ప్రతిష్ట ప్రత్యేక సంచిక అయోధ్య సంబంధించి పూర్తి చరిత్రను పుస్తకం రూపంలో విడుదల చేసిన పుస్తకాలను ఆదివారం స్థానిక 33 వ వార్డులో ఆయన ఇంటింటికి అంద జేశారు. ఈ సందర్భంగామాట్లాడుతూఅయోధ్యరామమందిరంకోసంవందల సంవత్సరాలుగా జరిగినటువంటి హిందువుల పోరాట విశేషాలు ఈ పుస్తకంలో సవివరంగా ఉన్నాయి. అందరూ చదవాల్సిన పుస్తకం కాబట్టి 33 వ వార్డునందు ఇంటింటికి ఇవ్వడం జరిగిందని అన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి పరమేశ్వరరావువినాయకనగర్‌రామసేవకులు కొంగతి సుబ్బారావు మోహనపు అనిల్ కుమార్ రాజు ఉల్లి సురేంద్ర మురికి సుబ్బ నరసింహులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో కుల గుణ సర్వే కార్యక్రమం

### కౌన్సిలర్ లక్ష్మి భార్గవి

**పులివెందుల మేజర్ న్యూస్ :** వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు లో కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి, సచివాలయ సిబ్బందితో కలిసి చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాల వారీగా జన గణన చేసి ఖచ్చితమైన కుల జనాభా ను నిర్ణయించి కులాల వారిగాప్రభుత్వం నుంచి వారికి రావలసిన సంక్షేమ పథకాలు కానీ,రిజర్వేషన్ లు కానీ నిర్దేశించిన మేరకు ప్రజలకు అందివ్వాలి అని రాష్ట్రప్రభుత్వం కుల గణన చేపట్టిందని ,అందులో భాగంగా ప్రతి వాలంటీర్ గడప గడప కు వెళ్లి విధిగా ఖచ్చితమైన వివరాలు సేకరిస్తున్నారు అని దీని వల్ల అణగారిన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రెటరీ దామోదర్ సచివాలయ్వాలంటీర్ లు పాల్గొన్నారు



## సమిష్టిగా పనిచేసి పార్టీని అధికారంలో తీసుకొద్దాం

– కౌన్సిలర్లకు వైకాపా ఇంచార్జి నిస్సార్ అహ్మద్ పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సమిష్టిగా పనిచేసి మదనపల్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లకు వైఎస్సార్సీపీ నియోజక వర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ పిలుపు నిచ్చారు.ఆదివారం నిస్సార్ అహ్మద్ ను మదనపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్లు జింక వెంకటా చలపతి,నూర్ అజాం,కౌన్సిలర్లు ప్రసాద్ బాబు, బాలగంగాధర్ రెడ్డి, చంద్ర శేఖర్,ఖాజా హుస్సేన్,ఈశ్వర్ నాయక్,రాజేష్, సీనియర్ నాయ కులు గుండ్లూర్ రఫీ,పసుపు రవి ఇతర నాయకులు ఆయన స్వగృహం నందుమర్యాదపూర్వకంగాకలిశారు.ఇందులో భాగంగానిస్సార్‌అహ్మద్‌నుపూలమాల, శాలువాతోఘనంగాసన్మానించారు.ఈసంద ర్భంగా నిస్సార్‌అహ్మద్‌మాట్లాడుతూఅందరి సహకారంతో పార్టీని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడమేలక్ష్యమన్నారు.అదేవిధం గాఈనెల 26వతేదీనమదనపల్లెపట్టణంలోజరిగేవైఎస్ ఆర్సిపి సమావేశానికి ముఖ్య అతిథిగాఎంపీపెద్దిరెడ్డిమిథున్‌రెడ్డిహాజరవుతున్నార న్నారు. కౌన్సిలర్లు,వైకాపా,ప్రజాప్రతినిధులు, నాయకులుసమన్వయంచేసుకొనిఆసమావేశాన్ని విజయవంతంచేయాలనిఆయన పిలుపునిచ్చారు.


## విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ : 80740 10854, 98854 04140, 76720 42522


# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించా

– మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా వెల్లడి – వేంపల్లి ఎస్సి కాలనీలో అట్టహాసంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించానని, ఆయన జీవితాన్ని చదివితే ప్రతి ఒక్కరూ ఉన్నతంగా ఎదగవచ్చునని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లి మండలం వేంపల్లి ఎస్సి కాలనీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం మదనపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాట్ల బయ్యన్న ఆధ్వర్యంలో బాస్ అధ్యక్షులు పిటియం శివప్రసాద్ అధ్యక్షతన బి.ఆర్. అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం అట్టహా సంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నవాజ్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానం కులమత రాజకీయాలకు అతీతంగా తాను మంచిని ప్రోత్సహించానని పేర్కొన్నారు. మానవ జీవితంలో ఏది శాశ్వతం కాదని ఎప్పటికీ చేసిన మంచి మాత్రమే మిగులుతుందని గుర్తు చేశారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లి ఉన్నత ఆశయాలతో విద్యావంతులు కావాలని పిలుపు నిచ్చారు.ఆనంతరం డిఎస్పి కేశప్ప మాట్లాడుతు భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ఆయన అందించిన రాజ్యాంగం ప్రకారమే దేశంలో అన్ని వ్యవస్థలు నడుచుకుంటున్నాయని గుర్తు చేశారు.కష్టపడినప్పుడు మాత్రమే గౌరవము ప్రాధాన్యత దక్కుతుందని ఆ దిశగా అందరూ ముందుకు సాగాలని సూచించారు.పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి,ప్రజల తలరాతలు మార్చిన విధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.గొప్ప దేశభక్తుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.భారతదేశ ప్రజలకు దారి చూపిన గొప్ప మహనీయుడు అని కితాబుచ్చారు.చాట్ల బయన్న మాట్లాడుతూ భారతరత్న బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తించి ఆచరించి తమ జీవితానికి అన్వయించుకొని ఉజ్వల భవిష్యత్తును చేరుకోవాలనే స్ఫూర్తితో విగ్రహ ఆవిష్కరణతో ప్రేరణ కల్పించామని పేర్కొన్నారు.ప్రజలకు నిస్వార్ధమైన సేవలు అందించిన ఎమ్మెల్యే నవాజ్ బాషా చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయించాలనే తన కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.తామంతా ఎమ్మెల్యే నవాజ్ బాష వెంటే నడుస్తామని ఆయన స్పష్టం చేశారు.అలాగే విగ్రహం ఏర్పాటుకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించిన నీరుగట్టి రమణతోపాటు దాతలను అబినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్నవరం రామచంద్ర వెంకటేష్,మునిసిపల్ కౌన్సిలర్ రేణుకమ్మ,సర్పంచ్ ఆదెమ్మ,మునిసిపల్ కో–ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డి,రూరల్ సిఐ శేఖర్, ఇస్మాయిల్,రత్న,మాజీ జడ్పిటిసి రంగప్పతోపాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




**సూర్య**

**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## చంద్రబాబును గెలిపించండి రాష్ట్ర భవిష్యత్తును కాపాడండి

**చిట్వేలి మేజర్ న్యూస్ :** చిట్వేలి మండల పరిధిలోని పోలోపల్లి గ్రామపంచాయతీలో ఆదివారం "బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగాపోలోపల్లిగ్రామంలో ఆదివారం రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాధ నాయుడు ముఖ్య అతిథిగా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కె కె చౌదరి అధ్వర్యంలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇవ్వబోయే సూపర్ సిక్స్ పథకాలపై వివరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న సైకో పాలనకు ప్రతి ఒక్కరూచరణగీతం పాడి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే నాయకుడిని, ప్రభుత్వాన్ని ఎంచుకోవాలన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అందరిని మోసంచేసి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పొల్లోపల్లిబూత్‌కమిటిసభ్యులుక్రిష్ణం రాజు, నారాయణ రాజు, రఘురామ రాజు, పార్లమెంట్ ఎస్.సి సెల్ కార్యదర్శి కొత్తూరు ఈశ్వరయ్య, బి.సి నాయకులు జల్లి నరసింహులు, కోడూరు మార్కెట్ యాడ్ మాజీ చైర్మన్ రవి కుమార్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు నరసింహ రాజు, మండల ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరాజు, పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యనిర్వహణ కార్యదర్శి బుంగటావుల రాజశేఖర్, పార్లమెంట్ బి.సి సెల్ కార్యదర్శి నాగయ్య యాదవ్, నియోజకవర్గ అర్.టి.ఎస్ అధ్యక్షులు తుంగా నవీన్, మండల టిడిపి నాయకులు కొండపనేని సురేంద్ర బాబు, కట్టా హరికృష్ణ, దుగ్గిన వెంకటయ్య, రామ చంద్ర యాదవ్, కొండా వెంకటేష్, రైల్వే కోడూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు సుప్రజ, మాజీ సర్పంచ్ తమ్మిసెట్టి శ్రీనివాసులు, మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు పెంచలయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి బాలకృష్ణ యాదవ్, మైనారిటీ నాయకులు కరీం భాష, రాయపు చంద్రమౌళి, రామిసెట్టి నరసింహులు, అద్భుత కుమార్, రమణ యాదవ్, మధిర మణి, తుర్రా విశ్వ, తమ్మిసెట్టి వెంకటేష్, దళిత నాయకులు పుటిక సుబ్బరాయుడు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాబోయే సాధారణ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధిస్తాం

తెలుగుదేశం పార్టీ నాయకులు



**కాశినాయన మేజర్ న్యూస్:** కాశి నాయన మండలలో బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ ఆశీస్సులతో యువ నాయకులు శ్రీ రితేష్ రెడ్డి సారధ్యంలో రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయ బావుటాఎగురవేసితెలుగుదేశంపార్టీఅధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి బహుమనంగా అందివ్వడమే లక్ష్యంగా బద్వేల్ ఇన్ ఛార్జ్ శ్రీ బొజ్జ రోషన్న "బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా కాశి నాయన మండలం కత్తెర గండ్ల పంచాయితీ కొండపేట, బాలరాజు పల్లె గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే సంక్షేమ పథకాలు గురుంచి వివరించి తెలుగుదేశం, జనసేన సుస్థిరకూటమికిమద్దతుగానిలవాలనికోరారు.ఈ కార్యక్రమంలో కాశి నాయన మండలపార్టీ అధ్యక్షుడు రాజారెడ్డికడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు గురువిరెడ్డి, క్లస్టర్‌ఇంచార్జ్‌మురుకుటివిజయ్‌కుమార్‌రెడ్డి, బసిరెడ్డి రవీందర్ రెడ్డి హెూండ్హా, పంగారవీంద్రారెడ్డి,నరసాపురంసర్పంచ్ చిన్నకాజావలి, కొండా రామ సుబ్బారెడ్డి,రోహిత్‌రెడ్డి,శ్రీనివాసులురెడ్డి,నరసింహారెడ్డి,రామిరెడ్డి, వెంకట సుబ్బయ్య,తిరుపలయ్య,చెన్నారెడ్డి,హుస్సేన్,ఫ్రాన్సిస్,జయన్న,గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ప్రచారణ విజయవంతం చేశారు

# కార్మిక-కర్షక మైత్రీ బంధానికి కృషిన నిర్మాత లెనిన్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** కార్మికవర్గ విముక్తి పోరాటం ఉత్పత్తి చేసిన సిద్ధాంత వేత్తల్లో లెనిన్ మార్బ్కు సరిసమానమైన వ్యక్తి అని వర్గచైతన్యం పైనా,చరిత్రపైనా అధ్య యనంకార్మికవర్గ విముక్తి పోరాటం ఉత్పత్తి చేసిన సిద్ధాంత వేత్తల్లో లెనిన్ మార్బ్కు సరిసమానమైన వ్యక్తి అని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు పట్టణంలోనీ స్థానిక సిపిఎం పార్టీ జెండా స్థూపం వద్ద లెనిన్ చిత్రపటానికి 100వ వర్ధంతి సంద ర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలెనిన్ 1916లో సామ్రాజ్య వాదంపై అద్భుతమైన విశ్లేషణ చేశారు. నేడు, ఒక శతాబ్దానికి పైగా, లెనిన్ వివరించిన సామ్రాజ్యవాదం ప్రాథమిక లక్షణమైన దోపిడీ, అసమానతలు, యుద్ధాలు, విధ్వంసం మరింత ఎక్కువైనాయి. అంతర్జాతీయ విత్తపెట్టుబడి ధ్వంసం చేస్తోంది.యుద్ధాలు, కరువులలో లక్షలాది మంది చనిపోతున్నారు. గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ క్షీణత కారణంగా భూగోళం తీవ్ర ప్రమాదంలో పడింది.లెనిన్ కార్మిక-కర్షక మైత్రీ సిద్ధాంతమూ, దాని ఆచరణ రష్యాలోనే కాకుండా చైనా, వియత్నాం, కొరియా, క్యూబాలో సైతం సోషలిస్టు విప్లవాలు విజయవంతం కావటానికి దారితీసింది. విప్లవాలు విజయ వంతమైన ఈ దేశాలన్నింటిలో, విప్లవ శక్తులు బూర్జువా-భూ స్వామ్య పాలక వర్గాలకు వ్యతిరేకంగాను,ఆ వర్గాలకు వెన కదన్నుగా నిలిచిన సామ్రాజ్యవా దానికి వ్యతిరేకం గాను పోరాటం చేయవలసి వచ్చింది.2000 సంవత్సరంలోతాజాపరిచినసీపీఐ(ఎం) కార్యక్రమం 7.6 పేరాలో "ప్రజల ప్రజాతంత్ర కూటమి ఏర్పడటానికి కార్మికవర్గం, రైతాంగం మధ్య ధృడమైన మైత్రీ బంధం ఉండటం కీలకం, ఆధారం. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడటంలో, విస్తృత ప్రజాతంత్ర పరివర్తన సాధించటంలో ఈ మైత్రీ బంధానికి అత్యంత ప్రాముఖ్యం వుంది.అన్ని విధాలా సామాజిక ప్రగతికి ఈ మిత్రత్వం హామీగా వుంటుంది.విప్లవాన్ని ముందుకు తీసుకుపోవటంలో ఇతర వర్గాల పాత్ర కార్మిక-రైతాంగ కూటమి బలం, స్థిరత్వం మీద ఆధారపడి ఉంది.భారత దేశంలో కార్మిక, కర్షక మైత్రి సామ్రాజ్యవాద వ్యతిరేక స్వాతంత్ర్య పోరాటంలో , అంతకుముందు జరిగిన కార్మికవర్గం, రైతాంగ చారిత్రాత్మక పోరాట సందర్భాలలో అనేకసార్లు వ్యక్తమైంది.ఇటీవలి సంవత్సరాలలో, 2018 నుంచి 2023 దాక సీఐటీయు, ఆల్ ఇండియా కిసాన్ సభ (ఎఐకెఎస్), ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఏడబ్ల్యూయూ) సంయుక్తంగా చేసిన దేశ వ్యాపిత పోరాటాల ద్వారా ఈ దిశలో చైతన్యంతో కూడిన కృషి జరిగింది.దుర్మార్గమైన మూడువ్యవసాయచట్టాలకు వ్యతిరేక ంగా ఏడాదిపాటు దేశవ్యాపితంగా జరిగిన పోరాటంలో ఈ మైత్రిని సాధించటం గొప్ప విషయం. ఈ పోరాటానికి నాయకత్వం వహించిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెఎం) కేంద్ర కార్మికసంఘాల(సీటీయు) నాయకత్వం లో కార్మికవర్గం నుండి అపారమైన మద్దతును అందుకున్నది. అదేవిధంగా సీటీయు నాయకత్వంలో జరిగిన దేశా వ్యాపిత సమ్మెలకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెఎం) తన పూర్తి మద్దతును అందించింది. ఈ రెండు వర్గాలు కలిసి సంయుక్తంగా జరిపే పోరాటాలు 2024లో కూడా కొనసాగుతాయి. ఏమైనప్పటికీ, ఇది ఒక చిన్న ప్రారంభం మాత్రమే. ప్రస్తుతంఅధికారంలోవున్న కార్పొరేట్-మతోన్మాద-మను వాద- నిరంకుశ ఆర్ఎస్ఎస్-బీజేపీ ప్రభుత్వాన్నిఓడించటానికిమరింత విస్తృతమైన, తీవ్రమైనఆందోళన, రాజకీయ, సైద్ధాంతిక, సంస్థగత చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. లెనిన్స్వప్నమైనకార్మిక-కర్షకకూటమిని నిర్మిం చడానికి భారత దేశంలోని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు అపారమైన కృషి చేయాలి. అది మాత్రమే భారతదేశంలో నిజమైన విప్లవాత్మక సామాజిక మార్పును సాధించగలదనీ తెలిపారు. సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్, విద్యార్థి యువజన సంఘాల బాధ్యుడు వినయ్ కుమార్ సిఐటియు ఆటోస్టాండ్ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, సిపిఎం పార్టీ సభ్యులు బాబు, కమల్ భాష సభ్యులు పాల్గొన్నారు.


లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



**- ఘనంగా లెనిన్ 100వ వర్ధంతి...**

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** దేశంలో, రాష్ట్రంలో కార్పొరేట్ శక్తులు ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, అరకొర వేతనాలతో శ్రమ దోపిడి జరుగుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు ఆరోపించారు.ఆదివారం బి.కొత్త కోటలో కామ్రేడ్ వీ.ఐ.లెనిన్ 100వ శత వర్ధంతి సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసిం హులు మాట్లాడుతూ సోషలిజం సాధకులు, విప్లవోద్యమ నేత వీ.ఐ లెనిన్ శత వర్ధంతి సభలను ఈ నెల 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు.ప్రపంచ శ్రామిక ప్రజల నాయకుడిగా పెట్టుబడి దారీ విధానాలపై అస్త్రాలు సంధించి,శ్రామిక రాజ్య స్థాపనే లక్ష్యంగా సోషలిజం కోసం లెనిన్ కృషి చేశారని తెలిపారు. కార్మిక,శ్రామికవర్గ పక్షపాతిగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం లెనిన్ చూపిన బాట నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సాంబ శివ, మహిళా సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి ఎం.సుమిత్రమ్మ, నియోజకవర్గపు కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో లక్షలాది పరిశ్రమలు మూత పడ్డాయని, కార్మికులను ఆదుకోవడంలో మోడీ వైపల్యం చెందారని తెలిపారు.రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూ మాఫియా, ఇసుక మాఫియా,మైనింగ్ మాఫియా,అవినీతి, గూండాయిజం విపరీతంగా పెరిగిపోయిందని, పరిపాలన వైఫల్యాన్ని ప్రశ్నించిన ప్రతి పక్ష పార్టీలపై అక్రమ పోలీసు కేసులు పెట్టి భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపి చారు.సంక్షేమ పథకాల పేరుతో గతంలో ఎవరూ చేయని అప్పులు జగన్మోహన్ రెడ్డి చేశాడని రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బి.వేణుగోపాల్ రెడ్డి,యస్.సలీం బాషా, ఏఐటిసి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.అష్రఫ్ అల్లి,యస్.తంబయ్యశెట్టి, సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్, హెచ్.షమీముల్లా,జి. రఘునాథ్, ఎస్.ఎం.డి.షఫీ, గంగులప్ప, నారాయస్వామి, కే.బాలకృష్ణ, గఫూర్ ఖాదర్ బాషా, ఆదినారాయణ, అలివేలమ్మ,రామాంజి, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# వైకాపా మండల కన్వీనర్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చిరాకి మహబూబ్ బాషా కుమారుని వేడుకల్లో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, మైదుకూరు వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపేలురెడ్డి, జిల్లా మైనార్టీ వర్బ్ బోర్డ్ చైర్మన్ హాజరై ఆశీర్వదించారు. ఆదివారం మండల కేంద్రమైన దువ్వూరులోని సి వి వి ఫంక్షన్ హాల్ నందు దువ్వూరు గ్రామానికి చెం దిన మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చిరాకి మహబూబ్ బాషా కుమారుడు అబ్దుల్ రెహమాన్, కోడలు లనిఖా మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన. మైదుకూరు ఎమ్మెల్యేశెట్టిపల్లె రఘురామిరెడ్డి, శెట్టిపల్లె నాగిరెడ్డి,



ఇరగంరెడ్డి తిరుపేలురెడ్డి, మధినా దస్తగిరి, వధూవరులను ఆశీర్వ దించారు. ఇంకా పలువురు రాజకీయ నాయకులు ఈ వివాహ వేడుకల్లో పాల్గొ నివధూవరులనుఆశీర్వదించిన వారిలోవైయస్సార్ కాంగ్రెస్పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కానాల ఓబుల కొండారెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మెరువ కృష్ణయ్య యాదవ్, వైఎస్సార్ సీపీ నాయకులు కుంపటి ఖాజా పీరా, కోగటం వీరారెడ్డి, మంచాల రాజగోపాల్ రెడ్డి, వివి స్వామి, బందే ఖాన్, సాబీర్ హుస్సేన్,ఆంధ్రప్రదేశ్రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, దువ్వూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను అక్రమ అరెస్టు ఆపలేవు



**లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్ :** అంగన్వాడీలు తమ సమస్యల సాధన కోసం రాష్ట్ర అంగన్వాడీల పిలుపుమేరకు ఈనెల 22వ తేదీన విజయవాడకు తరలి వెళతావున్న ఉద్దేశంతో ఆదివారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని అంగన్వాడీలు తెలిపారు.లక్కిరెడ్డిపల్లి అంగన్వాడి కార్యకర్తలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట 42 రోజులుగా సమ్మె కొనసాగుతున్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈనెల 22 తేదీన చలో విజయవాడ పిలుపు మేరకుఅంగన్వాడీలువెళుతున్నట్లువారుతెలిపారు.తిరిగి ముందస్తులో భాగంగా లక్కిరెడ్డిపల్లి పోలీసులు అంగన్వాడీలను అరెస్టు చేశారు.విజయ వాడకి వెళితే అరెస్టు చేసి కేసులు బనాయిస్తామని పోలీసులు అన్నట్లు కార్యదర్శి ఓబులమ్మ అన్నారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు కార్యదర్శి ఓబులమ్మ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎంత దూరమైనా ప్రయాణం చేస్తామని అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అని అన్నారు.మధ్యాహ్నం నుండి లక్కిరెడ్డిపల్లి పోలీసులు మమ్మల్ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి సాయంత్రం వరకు ఉంచుకున్నారని సాయంత్రం లక్కిరెడ్డిపల్లి ఎస్సై విష్ణువర్ధన్ మా దగ్గర సంతకాలు తీసుకుని వదిలారని ప్రాజెక్టు కార్యదర్శి తెలిపారు. చేసిన వారిలో ప్రాజెక్టు కార్యదర్శి ఓబులమ్మ, శ్రీవాణి, ప్రభావతి, రత్న, వెంకటసుబ్బమ్మ, నాగమణి మొదలగు వారు ఉన్నారు.

# అంగన్వాడీల ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్ళకూడదంటూ నిర్బంధించిన పోలీసులు



**మైదుకూరు మేజర్న్యూస్ :** అంగన్వాడీల ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్ళకూడదంటూ ఏఐటీయూసీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షురాలు గంగారపు చెన్నమ్మ,నియోజకవర్గ కార్యదర్శి రిజ్వానా, ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి,నాయకురాళ్లు జయశ్రీ, వెంకటలక్ష్మి, రామ తులసి, విజయలక్ష్మి తదితరులను ముందస్తు అరెస్ట్ చేసి సొంత పూచికతుత్తో బెయిల్ఇవ్వకుండారాత్రిపూటపోలీస్స్టేషన్లోనిర్భంధించినారు. ఇది హేయమైన చర్య అంటూ సిపిఐ నాయుకులు శ్రీరాములు, ఏఐటీయూసీ నాయకులు ఏవి. శివరాం, భవన నిర్మాణ నాయకులు పీరయ్య తెలియజేసినారు.

# ఆధునిక పద్ధతులను అవలంబించాలి

## మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ సమ్మేళనంలో ప్రముఖులు

**పులివెందుల మేజర్న్యూస్ :** ఆధునిక పద్ధతులలో పని విధానాలను అవలం బించేందుకు ప్రయత్నించాలని మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్స్ సమ్మేళనం లో ప్రముఖులు పేర్కొన్నారు భాగంగా ఆదివారం రాయలసీమ చాప్టర్కు సంబంధించి మైనింగ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో పులివెందులలోని వైయస్ కొండారెడ్డి కళ్యాణ మండపం నందు సమ్మేళనం నిర్వహించారు మొత్తం 27 విభాగాలలో మైనింగ్ ఇంజనీర్ అసోసియేషన్ పనిచేయడం జరుగుతుందని భద్రత ప్రమాణాలను మెరుగు పరచడంలోనూ మరియు ఇతర సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడంతో పాటు ఎప్పటికప్పుడు ఆధునిక పద్ధతులను అవలంబించేందుకు చర్యలను చేపట్టడం లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మీట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ మధుసూదన్ మెంబెర్ పివికే యాదవ్ సెక్రటరీ సుధాకర్ రాజు కౌన్సిల్ మెంబెర్ ప్రభాకర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వాసుదేవరెడ్డి యు సి ఐ ఎల్ శేఖర్ బాబు యు సి ఐ ఎల్ అడిషనల్ సూపర్డెంట్ విజయ్ మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రాములు తదితరులు పాల్గొన్నారు

